www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 19 మార్చి 2023
5
కాకినాడ

రూ.10 కోట్ల అన్నవరం దేవస్థాన భూమి స్వాధీనం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం బైపాస్ లో కబ్జాకు గురైన సుమారు రూ.10 కోట్లు విలువైన దేవస్థానం భూమిని ఎట్టకేలకు ఇఒ ఆజాద్ ఆధ్వర్యంలో కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకున్నారు. శనివారం 159 /1 సర్వే నెంబర్ లో 4.25 సెంట్లు దేవస్థానం భూమిని కౌలు దారుడు కౌలు కాలపరిమితి పూర్తి అయినప్పటికీ అధికారులు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చిన దేవస్థానానికి అప్పగించకుండా కాలయాపన చేస్తున్నారు. దీంతో ఇఒ ఆజాద్, తమ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్ అధికారులతో వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు దేవస్థానం లీజుల విభాగం అధికారులు తెలియజేశారు.

అధికారుల భద్రతకు మార్గదర్శకాలు

- ఎంవిఐకి మంత్రి విశ్వరూప్ పరామర్శ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

విధి నిర్వహణలో ఉన్న సమయంలో అధికారులకు భద్రత కల్పించేందుకు అవసరమైన మార్గ దర్శకాలు రూపొందించనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ వెల్లడించారు. దేశంలో ఎన్నడూలేని విధంగా, రాష్ట్ర రవాణా శాఖ

చిన్నారావు పరామర్శిస్తున్న జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతతో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

చరిత్రలో ఎప్పుడూలేని విధంగా విధి నిర్వహణలో ఉన్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.చిన్నారావుపై దాడి ఘటన అత్యంత దురదృష్టకరమని, బాధాకరమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. శనివారం సాయంత్రం మంత్రి విశ్వరూప్ కాకినాడ జిజిహెచ్‌ను సందర్శించి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.చిన్నారావుకు అందుతున్న వైద్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులతో సమీక్షించి ప్రస్తుతం చిన్నారావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మంత్రి విశ్వరూప్ మీడియాతో మాట్లాడారు. చిన్నారావుకు ఆరు గంటల పాటు (కమిటీ) వైద్యులు శస్త్రచికిత్స చేశారని.. ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి క్రిటికల్‌గానే ఉందని.. నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయన తప్పనిసరిగా సురక్షితంగా బయట పడతారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యం నిలకడగా ఉన్న తర్వాత కుటుంబ సభ్యులతో సంప్రదించి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చిన్నారావు కుటుంబానికి ధైర్యం చెప్పాలన్న ముఖ్యమంత్రి సూచన మేరకు ఇక్కడికి వచ్చామని.. కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని తెలిపారు. సంఘటనలో గాయపడిన డ్రైవర్ వీరబాబును కూడా మంత్రి పరామర్శించారు. అధికారిపై దారుణంగా దాడి జరగడం దురదృష్టకరమని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని విశ్వరూప్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో ఉన్న సమయంలో అధికారులకు భద్రత కల్పించేందుకు అవసరమైన మార్గదర్శకాలు రూపొందించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి, సమగ్ర విధానాన్ని రూపొందించనున్నట్లు తెలిపారు. రక్షణగా ఆర్మ్‌డ్ సిబ్బందిని నియమించాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోనున్నట్లు చెప్పారు. అదే విధంగా ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఏర్పాటు అంశంపైనా చర్చించనున్నట్లు మంత్రి విశ్వరూప్ వెల్లడించారు. మంత్రి విశ్వరూప్ వెంట జెసి సిహెచ్ శ్రీధర్, డిటిసి ఎ.మోహన్, డిఎస్పి పి.మురళీకృష్ణారెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ డి.హేమ లతాదేవి, ఆర్ఎంఒ డాక్టర్ అనిత, రవాణాశాఖ అధికారులు, వైద్యాధికారులు ఉన్నారు.

నిలకడగా చిన్నారావు ఆరోగ్యం

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత దేవి

చికిత్స పొందుతున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విధి చిన్నారావు ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత దేవి తెలిపారు. సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో పాటుగా ప్రభుత్వాసుపత్రిక తీసుకురావడంతో పాటుగా అందరి వైద్యుల సహకారంతో అతనికి చేసిన ఆపరేషన్ విజయవంతమయ్యిందని ఆమె తెలిపారు.15 చోట్ల కత్తిగాట్లకు కుట్లు వేయడంతో పాటు, ప్లాస్టిక్ సర్జన్, జనరల్, ఆర్థో సర్జన్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు మూడు మేజర్ ఆపరేషన్లు చేశారని అందరిని సమన్వయం చేసుకుంటూ చెన్నారావు ఆపరేషన్ విజయవంతం చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఆయన మాట్లాడుతున్నారని, బిపి, షుగర్ కంట్రోల్లో ఉన్నాయని, తినడానికి అయితే ఇప్పుడే ఏమీ ఇవ్వలేదని డాక్టర్ హేమలతాదేవి తెలిపారు.

అకాల వర్షాలకు అల్లాడుతున్న రైతు

కొంత మేలు... కొంత నష్టం..

గండేపల్లి మండలం బొర్రంపాడు హైవే పక్కనే వర్షానికి తడుస్తున్న ధాన్యం రాశులను ఒబ్బిడి చేసుకుంటున్న రైతులు

ప్రజాశక్తి - యంత్రాంగం

సాగునీటి ఎద్దడితో అల్లాడుతున్న రైతాంగానికి అకాల వర్షం కొంత ఊరట నిచ్చింది. గత మూడు రోజుల నుండి తుఫాన్ హెచ్చరికలు రావడంతో చాలావరకు కోతలు నిలుపుదల చేసిన మరి కొంత మంది కోతలు కోయడంతో శనివారం ఉదయం నుండి భారీ వర్షం కురవడంతో మరి కొంతమంది రైతులు పంట తడిసి ముద్దవ్వడంతో పంట నష్టం జరిగిందని, చిరు పొట్ట లోపలికి వర్షపు నీరు చేరడం వల్ల రాలోయే వరి గింజ పొల్లుగా మారిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయాధికారులు కోతలు పూర్తయిన రైతులు పంటను జాగ్రత్త చేసుకోవాలని, పంట కోత కోయని వారు కోతలు నిలిపివేయాలని సూచిస్తున్నారు. మామిడి రైతులు పిందె దశలో ఉన్న కాయ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వాతావరణ శాఖ మరో రెండు రోజులు వర్షాలు పడతాయని చెప్పడంతో ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు పట్టణాల్లో డ్రైనేజ్ సమస్యతో రోడ్లు జలమయమయి ప్రజలు ఇబ్బంది పడ్డారు.

తాళ్లరేవు : సాగునీటి ఎద్దడితో అల్లాడుతున్న రైతాంగానికి అకాల వర్షం కొంత ఊరట నిచ్చింది. మండలంలో సాగునీటి ఎద్దడితో పి.మల్లవరం పంచాయతీ, చొల్లంగి, ఉప్పంగల పరిధిలో సుమారు రెండు వేల ఎకరాల్లో సాగునీటి ఎద్దడి వల్ల పంటలు బీటలు వారగా శనివారం కురిసిన వర్షం కొంత రైతుకు మేలు చేసింది. వరి చిరు పొట్ట దశలో పంటకు పసుపు పచ్చ పురుగు ఆశించి వరి పైరును దెబ్బతీస్తుందని, పంట దోమపోటుకు గురయ్యే అవకాశంఉందని రైతులు చెబుతున్నారు.

మామిడి రైతుల ఆందోళన

కాజులూరు మండలంలోని పలువురు రైతులు కౌలు రైతులు హర్షం వ్యక్తం చేస్తుండగా మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో పలు గ్రామాల్లో నీటి ఎద్దడితో సతమతమవుతున్న రైతులకు ఈ వర్షం ఎంతగానో ఉపయోగపడుతుందని వేలకు వేలు పెట్టుబడులు పెట్టి మామిడి తోటలు లీజుకు తీసుకున్న మామిడి పంటకు నష్టం కలుగుతుందని మామిడి రైతులు తెలుపుతున్నారు. దీనిపై వ్యవసాయ అధికారి అశోక్ వివరణ కోరగా కాజులూరు మండలంలో రెండు నుండి మూడు శాతం మాత్రమే ఈనిక దశలో ఉందని ఈనిక దశలో ఉన్న పంటకు మాత్రం కొంత నష్టం కలిగే అవకాశం ఉందని చిరు పొట్ట దశలో గాని పొట్ట దశలో గాని ఉన్న వరి పంటకు నష్టం ఉండదని ఆయన తెలిపారు.

కోతలు మొదలు పెట్టిన్ల వ్యవసాయ హెచ్చరికలు

గండేపల్లి మండలంలో గత మూడు రోజుల నుండి తుఫాన్ హెచ్చరికలు రావడంతో చాలావరకు కోతలు నిలుపుదల చేసిన మరి కొంత మంది కోతలు కోయడంతో శనివారం ఉదయం నుండి భారీ వర్షం కుర డంతో మరి కొంతమంది రైతులు పంట తడిసి ముద్దవ్వడంతో పంట నష్టం జరిగిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 90శాతం కోతలు అయిపోయాయని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి తెలిపారు. తుఫాన్ హెచ్చరిక వల్ల కోతలు నిలుపుదల చేయమని రైతులను అప్రమత్తం చేసినట్టు తెలిపారు. వరి పంట సుమారు 250 ఎకరాలు కోతలు పూర్తయ్యాయని తెలిపారు. హెచ్చరిక చేసినప్పటికీ కొంతమంది రైతులు వరి కోత మిషన్ ద్వారా కోయించడంతో వర్షం వల్ల పంట బొర్రంపాడు సమీపంలో వరి పంట రాశి తడిసిపోయిన దాన్ని ఎత్తుకున్న రైతులు నష్టం జరిగే అవకాశం ఉండ వాపోతున్నారని వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి తెలిపారు. ఇదే వర్షం మరొక రెండు రోజులు కురిసినట్లయితే రైతులు తీవ్ర పంట నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. **సామర్లకోట రూరల్** శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకూ సామర్లకోట మండల పరిధిలో సుమారు 18 ఎంఎం వర్షపాతం నమోదు అయ్యింది. శనివారం కురిసిన వర్షం తమ పంట పొలాలకు మేలు చేస్తుందని రైతులు చెబుతున్నారు. అయితే ఆలస్యం నాట్లు వేసిన వికెరాయపురం, బోయినపూడి, మాధవపట్నం, ఉండూరు, అచ్చంపేట, వేట్లపాలెం, జి.మేడపాడు, పెదబ్రహ్మదేవం, హుస్సేన్‌పురం తదితర గ్రామాల్లో కొంచెం ముందుగా వరి నాట్లు వేసిన గ్రామాల్లో ఇప్పటికే వరి కంకులు సిద్ధమయ్యాయని, పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు అంటున్నారు. **సామర్ల కోట**లో అయిన రామారావుపేట వద్ద డ్రెయినేజ్ నీరు మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో మురికి నీరు మొత్తం రోడ్లపైకి ప్రవహించడంతో నివాసాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. **కోటనందూరు** మండలంలో అల్లిపూడి కాకరపల్లి, తాడిపాక , కోట నందూరు, ఇండిక పల్లి, ఎలిడి పేట గ్రామాల్లో కూడిన కొండపోతా వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి.

రైతులు అప్రమత్తంగా కావాలి

- వ్యవసాయ పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ మునిరత్నం

పెద్దాపురం ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు వల్ల వరి పంట నష్టం జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం వ్యవసాయ పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ పి.మునిరత్నం అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి 'శిక్షణ - సందర్శన' కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ప్రస్తుతం అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు తమ పంటల రక్షణ కోసం వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రబీ వరి పంట ఆశాజనకంగా ఉందన్నారు. చీడపీడల సమస్య తక్కువగా ఉన్న సమయంలో అకాల వర్షాల వల్ల తీవ్ర పంట నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ తరుణంలో రైతులు అప్రమత్తంగా ఉండి సరైన యాజమాన్య పద్ధతులు పాటించి పంట దిగుబడులు పొంద వచ్చన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన వంగడాలను వృద్ధిచేసి రైతులకు విడుదల చేసిందన్నారు. కొన్ని ప్రాంతాలలో శనగ, పొద్దు తిరుగుడు పంటలు ఆశాజనకమైన దిగుబడిని ఇస్తున్నాయన్నారు. ఆయా ప్రాంతాలలో విశ్వవిద్యాలయం రూపొందించిన శనగ, పొద్దు తిరుగుడు, మినుము, పెసల రకాలను అందుబాటులో ఉంచేందుకు కృషి జరుగుతుందన్నారు. ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వి నరసింహారావు మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటో తేదీ నుండి కొత్త జిల్లాలైన కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలలోని ముమ్మిడివరం, లాలాచెరువు గ్రామాల్లో కొత్త ఏరువాక కేంద్రాలు పని ప్రారంభిస్తాయన్నారు. డాక్టర్ ఎఎస్ ఆర్ శర్మ పలు పంటల్లో చీడ, పీడల నివారణ పై వివరించారు. అనంతరం క్షేత్ర సందర్శన చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ బాలాజీ నాయక్, డాక్టర్ ఐ సుధీర్ కుమార్, సుజాత, భరత్,జిల్లా ముఖ్య వ్యవసాయాధికారి ఎస్. మాధవరావు, డిడిఏ బోసు బాబు, ఆత్మ పిడి వై.జ్యోతిర్మయి, ఎడిఎలు పాల్గొన్నారు.



పి. మల్లవరం పంచాయతీ గ్రాంటు లో కొంత మేరకు తడిసిన వరి చేను

పెద్దాపురం వ్యవసాయ క్షేత్ర సందర్శించిన డాక్టర్ మునిరత్నం

ఇంటర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కేసు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం ఇంగ్లీషు పరీక్షలో ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడడాన్ని గమనించిన అధికారులు శనివారం కేసు నమోదు చేశారు. ఉమ్మడి జిల్లాలో 140 కేంద్రాల్లో ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం ఇంగ్లీషు పరీక్షలను నిర్వహిం చారు. కాకినాడలోని శ్రీ వికాస్ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో మాల్ ప్రాక్టీస్ ఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఆర్ఐఒ జివిఎస్ఎల్ నర్సింహం మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష రాసేందుకు వినియోగించే రైటింగ్ ప్యాడ్‌లపై ఏమైనా రాసి ఉంటే అనుమతించబోమని హెచ్చరించారు. రాతలు లేనివి మాత్రమే పరీక్షలకు అనుమతిస్తామని అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇంగ్లీషు పరీక్షలకు 40,364 మంది విద్యార్థులకు గానూ 39,119 మంది హాజరైనట్లు తెలిపారు. 1245 మంది గైర్హాజరు అయినట్లు పేర్కొన్నారు. వొకేషనల్ పరీక్షలకు 4638 మందికి గానూ 4384 మంది హాజరయ్యాని 254 మంది గైర్హాజరైనట్టు తెలిపారు. అన్ని స్క్వాడ్‌లు 81 పరీక్షా కేంద్రాలను పరిశీలించినట్లు వెల్లడించారు.

ప్యాడ్లు పరీక్షించి పరీక్షలకు అనుమతించండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జిల్లాలో జరుగుతున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు గాను విద్యార్థుల సౌకర్యం కొరకు పరీక్షా కేంద్రాలకు ప్యాడ్లు(అట్ట) క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలని జిల్లా వత్తి విద్యాశాఖ అధికారి జిజికెకె నూకరాజు శనివారం తెలిపారు. అభ్యర్థులు తీసుకొస్తున్న ప్యాడ్లను పరీక్ష కేంద్రాల వద్ద అనుమతించడం లేదన్న విషయం మా దష్టికి వచ్చిందని, విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు ప్యాడ్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతించాలని ఆయన కోరారు.



సంక్షేమ శాఖ అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ బృందం

సంక్షేమ హాస్టళ్లల్లో మౌలిక సౌకర్యాలపై వినతి

ప్రజాశక్తి - కాకినాడ

సంక్షేమ హాస్టల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి రమేష్‌కి ఎస్ఎఫ్ఐ బందం శనివారం వినతిపత్రం సమర్పించింది. పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యను అభ్య సించడం కోసం ఏర్పాటు చేసినంటువంటి వసతి గృహాలు నేడు నిరుప యోగానికి గురి అయ్యాయని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విమర్శించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.రాజా, జిల్లా కార్యదర్శి ఎమ్.గంగా సూరిబాబు సంయుక్తంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకోవడానికి వీలుగా ఉన్నటువంటి కళాశాల, విద్యాసంస్థల వద్ద వసతి కల్పించడం కోసం ఏర్పాటు చేసినటువంటి సంక్షేమ హాస్టళ్లు నేడు కనీస సౌకర్యాలు లేకుండా పోయాయని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలను రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి చేస్తామని చెప్పి నేడు అభివృద్ధికి ఆమడదూరంలో పెట్టిందని విమర్శించారు.కాకినాడ డివిజన్ లో ఉన్న బీసీ బాలికల కళాశాల హాస్టల్ ను శ్లాబు పడిపోవడానికి సిద్ధంగా ఉందన్నారు. వందమంది విద్యార్థినులు ఉంటే కేవలం ఆరు మాత్రమే మరుగు దొడ్లు ఉన్నాయని మిగిలినవి పడిపోతున్నాయన్నారు. బీసీ బాలుర కళాశాల హాస్టల్ కు గత పది రోజుల నుంచి సకాలంలో మంచి నీరు అందడం లేదని, మరుగుదొడ్లకి తలుపులు లేవన్నారు. కాకినాడ రూరల్ లో గల బీసీ బాలికల కళాశాల హాస్టల్ భవనం ఏడాది కాలంగా శిధిలావస్థకు చేరి పెచ్చులూడిపోయి పడిపోతున్న అధికారులు స్పందించడం లేదన్నారు. ప్రాణం భయం తో విద్యార్థులు బిక్కు బిక్కు మని హాస్టల్ లో ఏ క్షణానికి ఏమి జరుగుతుందో అని భయపడుతున్నా రన్నారు. ఐదునెలుగా బాలికల కళాశాల హాస్టల్‌కు రక్షణగా ఉండవలసిన ప్రహరీ గోడ గేట్ పాడై పోయినా కనీసం అధికారులు పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎటువంటి ప్రమాదాలు జరుగక ముందు గానే ప్రభుత్వం కళ్లు తెరవాలని సంక్షేమ హాస్టల్‌లకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర నాయకులు కే. మేరీ కప తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

పెద్దాపురం మండల పరిధిలోని ఎస్‌టి, ఎస్‌సి, బిసి హాస్టళ్లలో 10 వ తరగతి విద్యార్థులందరికీ శనివారం యుటిఎఫ్,ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్స్ సంక్షేమ అధికారులు రాజేశ్వరి, దేవప్రసాద్, శ్రీవల్లి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి రాజా,జిల్లా కమిటీ సభ్యులు శివ మాధవ్ పాల్గొన్నారు. **సామర్లకోట** గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి రాజా ఆధ్వర్యంలోని ఉచిత మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం దేవప్రసాద్, హాస్టల్ వార్డెన్ శ్రీవల్లి, పెద్దాపురం ఏబిసిడబ్ల్యూ రాజేశ్వరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ మాధవ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల పోటీల విజేత కుమార్ గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

విజయకుమార్ (ఫైల్)

రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పందెంలో పలుమార్లు తన యడ్లతో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్న సామర్లకోటకు చెందిన వల్లూరి సత్యేంద్ర కుమార్ (40) శనివారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. రైతు వల్లూరి సత్యేంద్ర కుమార్ ఇంట్లో నిద్రపోతుండగా శనివారం తెల్లవారు జామున 2 గంటలకు గుండె పోటు రాగా అతనిని చికిత్స నిమిత్తం కాకినాడ ట్రస్ట్ హాస్పిట తరలించారు. అయితే ఆయన చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు, వైసిపి నాయకులు ఆవాల లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్ లు యార్లగడ్డ జగదీశ్, నేతల హరిబాబు, సేపేని సురేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్యం చంద్రరావు, ఇరుసుమళ్ళ సాయి, తేదేపా నాయకులు, రైతు సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు సత్యేంద్రకుమార్ పార్థివ దేహాన్ని సందర్శించి, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తు చేసుకోండి : కమిషనర్

ప్రజాశక్తి - సామర్లకోట

పురపాలక సంఘం పరిధిలో పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళలకు స్వచ్ఛత అవార్డులు అందించేందుకు గానూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనరు.సిఎమ్ఎ నయీమ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవార్డులను అందజేయ నున్నట్లు కమిషనర్ నయీం అహ్మద్ తెలిపారు. **పెద్దాపురం** మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 30వ తేదీ వరకు జరిగే స్వచ్ఛ ఉత్సవ్ -2023 ను మహిళలందరూ విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర కోరారు. శనివారం మెప్మా కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు అధ్యక్షతన జరిగిన మహిళా సంఘ సభ్యుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఉత్సవ పోటీలో ఎక్కువ మంది మహిళలు పాల్గొనేలా ప్రోత్సహించి పెద్దాపురం మున్సిపాలిటీకి ఎక్కువ బహుమతులు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మెప్మా సీఎం ఎం వెంకటలక్ష్మి, సిఒలు సల్మా, శ్రీదేవి, వెంకటలక్ష్మి, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

తర్లంపూడిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ఉపాధి హామీ రక్షణకు 5న చలో ఢిల్లీ

ప్రజాశక్తి - కాజులూరు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు కె.ఎస్ శ్రీనివాస్‌లు శనివారం కాజులూరు మండలం వివిధ గ్రామాలలో ఉపాధి కూలీలనుకలిసి ఉపాధి హామీకి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వివరించి సంఘం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చినటువంటి ఉపాధి హామీ చట్టాన్ని 2014 నుండి అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా నిధులు తగ్గిస్తూ ఈ పథకంలో అనేక మార్పులు చేస్తూ పొమ్మనకుండా పొగ పెట్టే విధంగా వ్యవహరిస్తోందన్నారు. 2023 కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీకి ఒకేసారి 30 వేల కోట్లు కోత పెట్టిందన్నారు. అదేవిధంగా ఈ పథకంలో ఇప్పటివరకు ఉన్న గ్రూపు మేట్లను మార్చివేసి 40 కుటుంబాలకు ఒక మేటును నిర్ణయించి వారికి ఏ విధమైన పారితోషికం ఇవ్వకుండా వారి సొంత స్మార్ట్ ఫోన్లతో ఫోటోలు అప్లోడ్ చేయమని ఇంగ్లీషులో మాస్టర్లను పూర్తి చేయాలని ఇంకా అనేక విధాలుగా వేతనదారులకు అన్యాయం చేసే విధంగా మార్పులు చేసింద న్నారు. అందుచేత కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి సంవత్సరానికి లక్ష కోట్లు కేటాయించాలని, ప్రతి కుటుంబానికి 200 రోజులు పని రూ.600 వేతనం ఇవ్వాలని, పెట్రోల్ డీజిల్ గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని తదితరులు డిమాండ్లతో ఏప్రిల్ 5న లక్షలాది మందితో ఢిల్లీలో సభ జరుగుతుందని ఈ సభకు వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - కాకినాడ

రక్తదానం చేస్తున్న విద్యార్థి

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వింగ్ ఆధ్వర్యంలో ఆదిత్య కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వైడి రామారావు ప్రారంభించారు. శిబిరంలో కళాశాల విద్యార్థులు 100 మంది రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వై డి రామారావు, గౌరవ అతిథి ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ, తూర్పు గోదావరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డిలు మాట్లాడుతూ రక్తం ఏ కంపెనీ లోను తయారు కాదు కాబట్టి మానవతా దక్పథంతో. రక్తదానం చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిబిరంలో రక్తదానం చేస్తున్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ మరియు స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన కళాశాల ప్రిన్సిపాల్‌లను అభినందించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దుర్గరాజు, బ్లడ్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలరాజు, ప్రిన్సిపాల్స్ కె కరుణ, డి.బ్యూలా, డాక్టర్ రమేష్ , డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్‌చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఎల్ దివాకర రావు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్, ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్క్రాస్ వింగ్ వాలంటీర్లు అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

త్వరలో చొల్లంగిలో ఇళ్ల స్థలాల అప్పగింత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో చొల్లంగి గ్రామంలోని 112 ఎకరాలలో 5106 మంది లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు అప్పగించను న్నట్లు కార్పొరేషన్ కమిషనర్ కే. రమేష్ చెప్పారు. ఆ వెంటనే ఇళ్ల నిర్మాణ ప్రక్రియను కూడా చేపడతామన్నారు. హౌసింగ్- డే కార్యక్రమంలో భాగంగా శనివారం ఏడిసి సిహెచ్ నాగ నరసింహారావు, కార్పొరేషన్, హౌసింగ్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కమిషనర్ చొల్లంగి లేఅవుట్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. హద్దులు నిర్ణయించేందుకు రాళ్ల పాతడం, స్థలాన్ని చదును చేయడం, స్థలంలో పేరుకుపోయిన చెత్తను తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించి అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు కూడా పంపిణీ చేసామన్నారు. ఏప్రిల్ నాటికి జియో ట్యాగింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు స్థలాలను అప్పగించడంతోపాటు, ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమిషనర్ కే. రమేష్ వివిధ శాఖల అధికారులతో కలిసి కాకినాడ రూరల్ నియోజకవర్గ లబ్ధిదారులకు కేటాయించిన పండూరు లేఔట్ ను కూడా సందర్శించారు. అక్కడి ఇళ్ళ నిర్మాణ ప్రగతిని పరిశీలించారు.1086 ఇళ్లకు గాను 187 నివాసాలు వివిధ దశలో ఉన్నా యని కమిషనర్ చెప్పారు. మిగిలిన ఇళ్ల నిర్మాణా లను కూడా వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలను ఆదేశిం చారు. ఆ మేరకు లబ్ధిదారులను కూడా ప్రోత్స హించాలని కమిషనర్ సూచించారు.అదనపు కమిషనర్ సిహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు ప్రస్తుతం అనువైన సమయమన్నారు. లబ్ధిదారులకు సంబంధించి జియో ట్యాగింగ్‌తో పాటు నిధుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. నిర్మాణ ప్రక్రియలో ఎలాంటి సాంకేతికపరమైన ఇబ్బం దులు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిఇ సత్యనారాయణ రెడ్డి, టీపిఆర్ఓ మానే కృష్ణమోహన్, పలువురు డిఈలు ఏఈలు తదితర అధికారులు ఉన్నారు.



మున్సిపల్ మేనేజర్ అచ్యుతరావుకు వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు

సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ దారపురెడ్డి తాతాజీ అన్నారు. శనివారం సామర్లకోటలో పర్యటించిన అయన నూతనంగా సామర్లకోటలో ఏర్పడిన కార్యవర్గాన్ని అభినందించారు. మున్సిపాలిటీ పరిధిలో సమస్యలన్నిటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కషి చేస్తామన్నారు.. ప్రధానంగా ఏపీ జిఎల్ఐ, సిఎఫ్ఎంఎస్ పాన్ కార్డ్, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సమస్యలతోపాటు సచివాలయ ఉద్యోగులకు సమయపాలన లేకపోవడం వంటి సమస్యలతో సచివాలయ ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అచ్యుతరావుకు సామర్లకోటలో నూతనంగా ఏర్పడిన ఉద్యోగుల సంఘంతో సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగుల కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా జిల్లా జనరల్ సెక్రెటరీ బి జాన్ క్రిష్టాఫర్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కర్రి సుబ్బిరామి రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె.మధుసూదన్ రావు, సామర్లకోట సచివాలయ అధ్యక్ష , కార్యదర్శులు మేక జోగారావు, సింగరాజు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కాలేజీ పైనుంచి విద్యార్థిని తోసివేత
తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స

ప్రజాశక్తి -అయినవిల్లి

ఒక విద్యార్థిని తోటి విద్యార్థులు నర్సింగ్ కాలేజీ పైఅంతస్తు నుంచి తోసి వేసిన సంఘటన అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలోని ముక్తేశ్వరంలోని నర్సింగ్ కళాశాలలో శనివారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేటలోని పలివెలకు చెందిన బూసి పల్లవి ముక్తేశ్వరం వైఐఎస్ అండ్ బిఆర్ఎం నర్సింగ్ కాలేజీ ఫస్టియర్ చదువుతోంది. శుక్రవారం రాత్రి హాస్టల్ గదిలో తోటి విద్యార్థులతో డబ్బుల విషయమై వాగ్వివాదం చోటు చేసుకుంది. శనివారం పల్లవి ఉదయం బ్రష్ చేస్తుండగా తనను పై అంతస్తు నుంచి వెనుక నుంచి గెంటి వేశారని విద్యార్థిని తెలిపింది. తీవ్రంగా గాయపడిన ఆమెను అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతోంది. ఎస్ఐ ఎస్.నాగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరేసుకుని రోగి ఆత్మహత్య

ప్రజాశక్తి - కాకినాడ క్రైమ్

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి శనివారం ఫ్యాన్కు ఉరివేసుకుని చనిపోయినట్లు కాకినాడ వన్ టౌన్ పోలీసులు తెలిపారు. సామర్లకోటకు చెందిన చక్కిటాల వెంకట రమణ ఆస్మా వ్యాధితో బాధ పడుతున్నాడని రెండు రోజుల క్రిందట కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్లో జాయిన్ చేశారు. అయితే అతను అనుకోకుండా ఫాన్కు ఉరివేసుకుని చనిపోయి ఉండడం సిసి కెమెరాలో గమనించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే కాకినాడ వన్ టౌన్ పోలీసులకు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేపట్టారు. చనిపోయిన వెంకటరమణ ఆస్పత్రిలో జరుగుతున్న సివిల్ కాంట్రాక్ట్ పనులో సూపర్వైజర్ పనిచేస్తున్నాడు. అతనికి ఆస్మా కారణంగా ఆ ఇబ్బంది పడుతుండేవాడు, దాని కారణంగా బుధవారం రాత్రి ఇంట్లో కళ్లు తిరిగి పడిపోవడంతో వెంటనే గురువారం ఉదయం హాస్పిటల్లో చేర్పించినట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి హాస్పిటల్లో తన వద్ద ఉన్న కొడుకును ఇంట్లో అమ్మ ఒక్కతే వుంది గాబట్టి నువ్వు వెళ్లి ఉదయం రమ్మని పంపించాడని తెలిపారు. అయితే ఉదయం వచ్చే సరికి ఆయన ఉరివేసుకుని చనిపోయినట్లు తెలిసిందని కొడుకు వాపోయాడు. అయితే తన పోరాటానికి కారణం అనారోగ్య సమస్యలేనని భావిస్తున్నారు. కేసును కాకినాడ వన్ టౌన్ సిఐ ఎం.కృష్ణ నేతృత్వంలో ఎస్ఐ చిరంజీవి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.9.91లక్షల నగదు చోరీ

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలో మెహర్ కాంప్లెక్స్ సమీపాన యూనియన్ బ్యాంక్ వద్ద శనివారం పట్టణానికి చెందిన పుల్లా సూరిబాబు అనే వ్యాపారి జూపిటర్ మోటార్ సైకిల్ డిక్కీలో ఉంచిన రూ. 9.91 లక్షల నగదును గుర్తుతెలియని దొంగ అపహరించాడు. బాధితుడు సూరిబాబు ఫిర్యాదుతో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని పోలీసు బృందాలు బ్యాంక్ శాఖ సిబ్బంది దొంగ ఆచూకీ కోసం దర్యాప్తును ప్రారంభించారు. బాధితుడు సూరిబాబు తెలిపిన వివరాలు ఇవి.. యూనియన్ బ్యాంక్లో నగదు డిపాజిట్ చేసేందుకు వ్యాపారానికి సంబంధించిన సొమ్ము 9.91 లక్షలు తన జుపిటర్ మోటార్ సైకిల్ డిక్కీలో పెట్టి బ్యాంక్ ఎదురుగా తమ షాపులు వద్ద బండి పెట్టి షాపులోకి వెళ్లి తిరిగి వచ్చేసరికి నగదు మాయమైందన్నారు. అయితే సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా తన మోటార్ సైకిల్ ఉంచిన స్థలంలో సీసీ కెమెరాకు అడ్డుగా ఒక ఫ్లెక్సీ బోర్డు ఉండడంతో చోరీ చేసిన వ్యక్తి కెమెరాకు చిక్కలేదని బాధితుడు సూరిబాబు పోలీసులకు తెలిపారు. కాగా అనుమానితులపై మెహర్ కాంప్లెక్స్ సెంటర్ మొదలుకుని స్టేషన్ సెంటర్ వైపు రచన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ వైపు గల అన్ని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించేందుకు పోలీసులు బృందాలుగా విడిపోయి తక్షణమే దర్యాప్తు చర్యలు ప్రారంభించారు. కాగా చోరీ జరిగిన ప్రాంతాన్ని క్రైమ్ డి.ఎస్.పి, పెద్దాపురం సిఐ సయ్యం తదితరులు పరిశీలించారు. సూరిబాబు ఫిర్యాదు మేరకు స్థానిక సిఐ దుర్గాప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎక్సైజ్ స్టేషన్లో తాగుబోతు వీరంగం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం తెల్లవారుజామున తాగుబోతు కత్తితో వీరంగం సృష్టించాడు. స్టేషన్ సెంట్రీగా విధులు నిర్వహిస్తున్న ఎస్ చిన్నప్పడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెండ్యాల శ్రీను అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో స్టేషన్ గేటు తీయమని కేకలేశాడు అన్నారు. గేటు తీయకపోవడంతో గోడదూకి లోపలికి వచ్చి కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించడంతో స్టేషన్ లోపలికి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. దీంతో ఆగ్రహించిన ఎక్సైజ్ జీపు అద్దాలు బద్దలు కొట్టి, మోటార్ సైకిల్ అరటి చెట్లను ఇష్టానుసారం కత్తితో నరికి వెనుతిరిగి వెళ్లిపోయాడని తెలిపారు. ఈ విషయమై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి మెడలో బంగారం చోరీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లరేవు మెయిన్ రోడ్డు పై శనివారం ఒక వృద్ధ మహిళ మెడలోని బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు కోరంగి ఎస్ఐ. వి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. శనివారం రాత్రి తాళ్లరేవులో గల పోస్ట్ ఆఫీస్ వద్ద వృద్ధురాలు నడిచి వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు మోపెడ్ పై ఆమె ఎదురుగా వచ్చి ఆమె మెడలోని బంగారం గొలుసు, నల్లపూసలు లాక్కుని యానం వైపు వెళ్లిపోయారన్నారు. వారిద్దరు నిక్కరు ధరించి ఉన్నారు. మోపెడ్ నడిపే వ్యక్తి ముదురు (ఆకుపచ్చ కావచ్చు) రంగు టి-షర్ట్, వెనుక కూర్చున్న వ్యక్తి నలుపు రంగు టీ షర్ట్ వేసుకున్నట్లు గా గుర్తించారు. ఆచూకీ తెలిస్తే సెల్ నెంబర్ 9440796558కు తెలియచేయాలని పోలీసులు పేర్కొన్నారు.

నలుగురిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని చెందిన ఒక మహిళతో పాటు నలుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసి తహశీల్దార్ టి.రాధిక ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ కొవ్వూరు సిఐ ఎ సత్యనారాయణ శనివారం తెలిపారు. అన్నదేవరపేటకు చెందిన కె.రమణ, తిరుగుడుమెట్టకు చెందిన వి.గణపతి, తుపాకులగూడెంకు చెందిన ఎస్.సత్యనారాయణ, వేగేశ్వరపురం గ్రామానికి చెందిన కె.వీర వెంకట సత్యనారాయణపై బైండోవర్ కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

క్రమంగా వ్యతిరేకత.. ఆశల బడ్జెట్ తలకిందులు..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజల్లో వ్యతిరేకత క్రమ క్రమంగా వ్యక్తమవుతుండటంతో అధికార పార్టీ, అనుయాయులను నైరాశ్యం వెంటాడుతోంది. తాజాగా జరిగిన ఎంఎల్సి ఎన్నికల్లో స్థానిక సంస్థలు మినహాయిస్తే పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాల్లో అధికా పార్టీ అభ్యర్థులకు చుక్కెదురైంది. స్వల్ప మెజారిటీతో కొన్ని చోట్ల విజయం వరించినా మరి కొన్ని చోట్ల అపజయం తప్పలేదు. విజయం సాధించి స్థానాల్లో జరిగిన అక్రమాలపై సర్వత్రా చర్చ నడుస్తోంది. రూ. కోట్లు ఖర్చు చేయటం, దొంగ ఓట్లు చేర్పించటమే ప్రధాన కారణమనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల భవిష్య నిధిని హరించే సిపిఎస్ పెన్షన్ విధానాన్ని అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనూ రద్దు చేసి, పాత విధానాన్ని అమలు చేస్తామని హామి ఇచ్చిన విషయం విధితమే.అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నా ఆ హామీ అమలుకు నోచుకోలేదు. హామీని అమలు చేయమని కోరిన ఉపాధ్యాయులపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు వేధింపులకు పాల్పడటం పరిపాటిగా మారింది. మరో వైపు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీకూడా బుట్టదాఖలైంది. దీంతో పట్టభద్రుల ఆగ్రహానికి సైతం గురికాక తప్పలేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 175కి 175 స్థానాలు గెలుస్తామని చెప్పుకుంటున్న అధికార పార్టీ నాయకులకు తాజా ఫలితాలతో కొంత ప్రజాభిప్రాయంపై స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోకపోతే రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ ప్రజాసంఘాలు హితవు పలుకుతున్నాయి.

ఆశల బడ్జెట్ తలకిందులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ జిల్లా ప్రజల ఆశలను తలకిందులు చేసింది. మరో ఏడాదిలో ఎన్నికలు రానున్నాయనే వాతావరణం ఉండటంతో ఈ బడ్జెట్కు ఓ ప్రత్యేకత ఉంది. జిల్లాలో ఫలితాలే రాష్ట్ర మంతా వ్యక్తమవుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. జిల్లాల పునర్విభజన తర్వాత ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలు తిష్ట వేశాయి. గతంలో ప్రారంభించిన అనేక ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయి. ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించటంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడింది. అత్యధిక మంది ఉపాధి పొందుతున్న వ్యవ సాయ రంగానికి మొండి చేయి చూపించింది. సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా విస్మరించటంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. జిల్లాలో కీలకమైన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నిర్వహణకు గతంలో కేటాయించిన రూ.61 కోట్లు ఇప్పటికీ వెచ్చించలేదు. తాజా బడ్జెట్లో కేటాయింపుల ప్రస్తావనే లేకపోవటం ప్రభుత్వ చిత్తశుద్ధిని దర్పణం పడుతోందని రైతు సంఘాలు మండిపడుతున్నాయి. కాల్వల ఆధునీకరణ లేకపోవటంతో ప్రతి ఏటా రబీలో పంటలు బీడువారిపోతూండటంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. రైతు పక్షపాత ప్రభుత్వం అంటూనే.. నీటి వనరుల నిర్వహణపై దృష్టి సారించక పోవటం, గోదావరి నది పరిరక్షణకు నిధులు కేటాయించకపోవటం విస్మయానికి గురి చేస్తోంది.

విద్యార్థులలో టెన్షన్.... టెన్షన్..

విద్యార్థులకు పరీక్షలు మొదలవటంతో సర్వత్రా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఓ వైపు ఉపాధ్యాయులు, మరోవైపు తల్లిదండ్రుల్లోనూ ఉత్కంఠ తప్పడం లేదు. కరోనా విజృంభణ నేపథ్యంలో అమలు చేసిన లాక్డౌన్ తర్వాత 2022-2023 విద్యా సంవత్సరం పూర్తి స్థాయి తరగతులు జరిగాయి. పదో తరగతి,

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో గతేడాది జిల్లా పూర్తిగా వెనుకబడిన విషయం విదితమే. తాజాగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్షల నిర్వహణలో అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లలో అక్కడక్కడా అపసృతులు వ్యక్తమవుతున్నాయి. వసతులు, సౌకర్యాలు కల్పించటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో విద్యార్థులకు సమస్యల నడుమే పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్మీడియెట్, పదో తరగతి ఫలితాలలో గత పరస్థితులు పునరావృతం కాకుండా మంచి ఫలితాలు రావాని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల లోనూ ఆకాంక్ష వ్యక్తమవుతోంది. వారి ఆకాంక్షలకు తగ్గటుగానే మంచి ఫలితాలు సాధిస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

వర్షం టెన్షన్... టెన్షన్...

అకాల వర్షాలు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా రబీ సాగు కొన్ని చోట్ల వరి పొట్ట దశలో ఉండగా మరి కొన్ని చోట్ల కోత దశకు చేరింది. ఈ పరిస్థితుల్లో అకాల వర్షాలు కురవటం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. మెట్ట, డెల్టాలోని శివారు రైతులు గత కొన్ని రోజులుగా సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయం విధితమే. తాజా వర్షాలు అక్కడి రైతులకు కొంత ఊరట ఇచ్చాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వేసవిలో సాగు, తాగునీటి సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

రానున్న వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు ఎదురుకాకుండా నిర్దిష్ట ప్రణాళికలను అమలుచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ జడ్పి కార్యాలయంలో జరిగిన స్థాయీ సంఘాల సమావేశంలో జడ్పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు వివిధ స్థాయీ సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, జగనన్న స్వచ్ఛ సంకల్పం, జాతీయ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలలో ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనులు, సభ్యులు లేవనెత్తిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులు తీసుకున్న చర్యలపై చర్చించారు. అనంతరం ఛైర్మన్ వేణుగోపాలరావు మాట్లాడుతూ ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు ఆయా సంఘాల ఛైర్పర్సన్ల అధ్యక్షతన జరిగాయని తెలిపారు. సంఘాల సభ్యులు.. అధికారులతో వివిధ అంశాలపై చర్చించారన్నారు. ప్రధానంగా గ్రామీణ నీటి సరఫరా, రహదారులు, వ్యవసాయం, విద్య వైద్య, పంచాయతీరాజ్ తదితర అంశాలపై చర్చించారన్నారు. వేసవిలో సాగు, తాగునీరు సరఫరాకు పటిష్ట ప్రణాళికతో గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించేలా ఆదేశించామన్నారు. గ్రామాల్లో ఉన్న మంచినీటి ట్యాంకులను అన్నిటిని శుభ్రం చేసుకుని నీటితో నింపేలా,

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి ఛైర్మన్ వేణుగోపాలరావు

పంటలు పండించే రైతులకు సాగునీటి సమస్యలు ఎదురు కాకుండా నీటి ప్రవాహం సక్రమంగా ఉండేందుకు కాలువలను శుభ్రం చేసే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏప్రిల్లో జరుగనున్న పదోతరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఆధీనంలో కాకినాడ రామారావు పేట టౌన్ రైల్వే స్టేషన్ సమీపంలో గల జిల్లా పరిషత్ కళ్యాణ మండపం అందరికీ అందుబాటులో ఉండేవిధంగా గతంలో ఉన్న అద్దె రుసుమును సవరించామని వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా సవరించిన ధరతో కూడిన కరపత్రాన్ని ఛైర్మన్, సీఈవో, జడ్పిటిసి సభ్యులతో కలిసి విడుదల చేశారు..

– వ్యవసాయ స్థాయీ సంఘం (వ్యవసాయం) ఛైర్మన్, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించారు. జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఈ-క్రాప్ నమోదు, ధాన్యం కొనుగోలు, మూడో పంటపై రైతులకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా అనుబాబు మాట్లాడుతూ రబీ సీజన్ అనంతరం మూడో పంటగా అపరాలు, పచ్చి రొట్టలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించా లన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో 50 శాతం సబ్సిడీపై అవసరమైన విత్తనాలు రైతులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

– స్త్రీ, శిశు సంక్షేమం స్థాయీ సంఘం ఛైర్మన్ రొంగల పద్మలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంగన్వాడీ భవనాల నిర్మాణం, చిన్నారులకు పౌష్టికా హారం సరఫరా, నాణ్యత తదితర అంశాలపై సభ్యులు ఐసీడీఎస్ అధికారు లతో కలిసి చర్చించారు.

– గ్రామీణ అభివృద్ధికి సంబంధించి తాగునీరు కొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు కుక్కల బెడద నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు డీపీవో ఆర్.విక్టర్ సభ్యులకు వివరించారు.

– జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని దినాలు ప్రజలకు కల్పించనున్నట్లు డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి వివరించారు.

– ఏజెన్సీ, ఇతర ముంపు మండలాల సమస్యలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఏజెన్సీ మండలాల జడ్పిటిసి సభ్యులు అధికారులను కోరారు. సమావేశంలో జడ్పి సీఈవో ఎన్వివి సత్యనారాయణ, డిప్యూటీ సిఇఒ ఎ.రమణారెడ్డి, ఎఇ ఎం.బుజ్జి బాబు హౌసింగ్, డీఆర్డీఏ, ఇరిగేషన్, వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, విద్యా, వైద్యం, రోడ్డు భవనాల, పంచాయతీ రాజ్ తదితర శాఖలకు చెందిన కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ లీకై ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఎండపల్లి గ్రామంలో గ్యాస్ బండ లీకై తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది శనివారం ఉదయం ఇంట్లో ఉన్న చిన్న పిల్లవాడిని చూసుకుంటున్న సమయంలో వంటగది నుండి గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయని తన బాబుని తీసుకుని బయటికి వచ్చినట్లు కొండ చంటిబాబు భార్య తెలిపింది. మంటలు పూర్తిస్థాయిలో వ్యాపించడంతో సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బందిచేరుకుని మంటలను అదుపు చేశారు కానీ అప్పటికే తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో రూ.4 లక్షలు, ఐదు కాసుల బంగారం, గృహోపకరణాలు మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. పిఠాపురం ఎంఎల్ఎ పెండం దొరబాబు ఆదేశాలతో ఎంపిపికారే సుధా శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వం నుండి రావాల్సిన నష్టపరిహారాన్ని వచ్చే విధంగా కృషి చేస్తానని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.

నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

ప్రజాశక్తి - కాకినాడ

యువ ఇంజనీర్లు సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపర్చుకుని సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని జెఎన్టియుకె ఉపకులపతి జివిఆర్.ప్రసాదరాజు పిలుపునిచ్చారు. జెఎన్టియుకె ప్రాంగణంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈసిఈ), మెకానికల్ ఇంజనీరింగ్ (ఎంఈ) విభాగాల వారు జెఎన్ టియుకె డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ సహకారంతో జాతీయస్థాయి సింపోజియం టెక్ఫెస్ట్ను శనివారం అలూమ్ని ఆడిటోరి యంలో నిర్వహించారు. ఈఈఈ ఫెస్ట్ను ఎన్ కర్వ్-2కె23, ఈసిఈ ఫెస్ట్ను ఎస్పార్క్-2కె23, మెకానికల్ ఇంజనీరింగ్ ఫెస్ట్ను టార్క్-2కె23గా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రసాదరాజు, ప్రత్యేక అతిథులుగా ఓఎసి డి.కోటేశ్వరరావు, డిఇ బి.బాలకష్ణ, యుసిఇకె ప్రిన్సిపాల్ ఎం.హెచ్.ఎం.కష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్లు యు.వి.రత్నకుమారి, కె.మీరా హెబ్ పాల్గొన్నారు. మూడు విభాగాల డైరెక్టర్లు కె.రవీంద్ర, ఎన్.బాలాజీ,

సావనీర్లను, సిడిలను విడుదల చేస్తున్న ఉపకులపతి ప్రసాద్ రాజు, అధ్యాపకులు

ఎన్.మోహన్ రావు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఎన్.సుమతి డాక్టర్ వి.జయప్రసాద్, డాక్టర్ వి. కళ్యాణ్ మనోహర్, డా.కె.రమాదేవి, డాక్టర్ ఆర్.మధులు హాజరై జ్యోతి ప్రజ్వలన అనంతరం మూడు విభాగాల సావనీర్లను, సిడిలను విడుదల చేశారు. అనంతరం టెక్ ఫెస్ట్ భాగంగా విద్యార్థులకు వర్క్షాప్, ప్రాజెక్టు, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, స్పాట్ ఈవెంట్స్, టెక్నికల్ క్విజ్లు నిర్వహిం చారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు, యుసిఇకె, అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలుని అపహరించిన నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-మండపేట

జెడ్.మేడపాడు బస్ షెల్టర్ వద్ద బాలుడుని అపహరించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్చేశారు. అపహరణ కేసును పోలీసులు ఛేదించి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. రూరల్ ఎస్ఐ బల్లా శివకష్ణ శనివారం తెలిపిన వివరాలు ఇవి.. పంతాడి సూరిబాబు భార్య చిన్నారి వారి ఇద్దరు కుమారులతో కలిసి జడ్. మేడపాడు వంతెన వద్ద వున్న బస్ షెల్టర్ లో నివాసం ఉంటున్నారు. బుధవారం ఎవరు లేకపోవడం చూసి ప్రభు(3) అనే చిన్నారిని అపహరించుకుపోయారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. నిందితులు రాజమహేంద్రవరం, ధవలేశ్వరానికి చెందిన వరద చంద్రమోహన్, నవుడు భవాని, తొండవరపు గౌతమి ఈ ముగ్గురు పేద పిల్లలను కిడ్నాప్ చేసి, వారిని వేరొకరికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో బాలుడిని కిడ్నాప్ చేశారు. నిందితులు రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ నుండి విజయవాడ తీసుకుని వెళ్లి బాలుడుని అక్కడ అమ్మాలని తమకు వచ్చిన సమాచారంతో ముగ్గురిని అదుపులోనికి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, కిడ్నాప్ కి ఉపయోగించిన బైక్ ను స్వాధీనం చేసుకున్నారు.బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

లారీ ఢీకొని సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో కరిచర్లగూడెం మాతంగమ్మ మెట్ట వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ మృతి చెందాడు. వివరాలు ఇవి.. గోపాలపురం మండలంలోని భీమోలు గ్రామ సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్గా దేవరపల్లి నవీన్ విధులు నిర్వహిస్తున్నారు. శనివారం గోపాలపురంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ రిసెప్షన్ కు హాజరై అనంతరం విధులు ముగించుకుని తన ఇంటికి జంగారెడ్డిగూడెం కారులో వెళుతున్నాడు. ఈ సమయంలో కోదాడ నుంచి వైజాగ్ సిమెంటు లోడుతో వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్ సంఘటన స్థలంలోనే మృతి చెందారు. నవీన్ మృతదేహాన్ని గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నవీన్ కు వివాహమై ఏడేళ్ల వయసుగల కుమారుడు ఉన్నాడు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

యర్నగూడెంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థులు తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక సెయింట్ జోసెఫ్ స్కూల్లో టెన్త్ చదువుతున్న నలుగురు విద్యార్థులు స్కూల్లో జరగనున్న ఫేర్వెల్ డేకు హాజరయ్యే సమయంలో.. యర్నగూడెం నుంచి దేవరపల్లి వైపు మోటార్ సైకిల్తో వెళుతూ ముందు వెళ్తున్న ఆటోను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో నలుగు విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఒకరు పరిస్థితి విషమంగా ఉంది. వీరిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బంగారం, నగదు చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-ఐ.పోలవరం

బంగారం వస్తువులు, నగదు చోరీచేసిన ఇద్దరు నిందితులను పోలీసులు శనివారం అరెస్ట్చేశారు. వివరాలు ఇవి.. మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో కాళేవారి వీధిలో ఉంటున్న కాలేమని కళావతి, చింతలపూడి గోగులమ్మకు ఇద్దరు వ్యక్తులు ఈ నెల 13న జ్యూస్లో నిద్రమాత్రలు కలిపి ఇచ్చి బంగారు వస్తువులు, నగదు చోరీచేశారు. దీనిపై ఐ.పోలవరం ఎస్ఐ సిహెచ్.రాజేష్, కేసు నమోదు చేశారు. శనివారం యానాంనికి చెందిన ఇద్దరు నిందితులు గొల్లపల్లి జగదీశ్వరి, ఉంద్రు దుర్గాప్రసాద్ పట్టుకొని వారి వద్ద నుంచి 25 గ్రాములు బంగారం, రూ.7వేలు నగదు స్వాదీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి ముమ్మిడివరం కోర్టులో హాజరుపరచి, వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

మత్స్యకార ఉత్పత్తులతో మహిళలకు ఉపాధి

ప్రజాశక్తి-కాట్రేనికోన

మత్స్యకార ఉత్పత్తులతో మహిళలకు ఉపాధి కలుగుతుందని జిల్లా మత్స్య శాఖాధికారి షేక్ లాల్ మహమ్మద్ అన్నారు. శనివారం బలుసుతిప్ప గ్రామ పంచాయతీ కార్యాలయంలో అటవీశాఖ, మత్స శాఖ ఆధర్వంలో మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల,రొయ్యల వినియోగం పెరగాలంటే, పచ్చళ్లుగా తయారు చేసి అమ్మకాలు చేయాలన్నారు. శిక్షణ పొందిన మహిళలు గ్రూపులుగా ఏర్పడితే ప్రభుత్వ పరంగా రుణ సదుపాయాలను కల్పిస్తామన్నారు. ద్వారపూడి ఎఫ్డిఒ విళ్ల రమణ రావు, ఎఫ్డిఒలు అనురాధ, కె. రామకష్ణ తదితరులున్నారు.

శ్రీనిధి పథకంతో మహిళలకు లబ్ధి

ప్రజాశక్తి-కాట్రేనికోన

స్త్రీ నిధి పథకం మహిళలకు లబ్ధిచేకూరుతుందని స్త్రీ నిధి మేనేజర్ కె.శివ కుమార్ తెలిపారు శనివారం కాట్రేనికోన మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరాపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సంఘం సహాయకురాలు ఉద్దేశించి శివకుమార్ మాట్లాడుతూ మహిళలు అధిక వడ్డీలకు గురికాకుండా సెర్ఫ్, స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. అర్హత గల సంఘ మహిళలు ప్రయోజనం పొందవచ్చునని ఆయన తెలిపారు కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ఎమ్.వెంకటేశ్వర రావు, సిసి ఎమ్.విజయ లక్ష్మి, విఒఎలు దుర్గా, జ్యోతి, రుక్మిణీ, బేబీ, సరస్వతి, మంగ, సత్యజ్ఞాన కుమారి తదితరులున్నారు.

తాపేశ్వరంలో జగనన్న ఇళ్ల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరంలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లను ఎంపిపి ఉండమట్ల వాసు శనివారం పరిశీలించారు. కాలనీలో ఇల్లు నిర్మించుకున్న అందరికీ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కాలనీకి వెళ్లే రోడ్డు పనులు ఆదివారం ప్రారంభిస్తారన్నారు.

పాస్పోర్టు పడిపోయినది

తాళ్ళరేవు మండలం, కోరంగి గ్రామానికి చెందిన జగతాని కుమారి, భర్త: నూకరాజు, డో.నెం. 3-7/1, పెద్దబొడ్డు వెంకటాయపాలెం గ్రామ నివాసి అను నాకు చెందిన నా **పాస్పోర్టు నెం. P9989596** ది.10-03-2023 తేదీన తాళ్ళరేవు నుంచి కాకినాడ వెళ్ళు మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసు నందు తెలియపరచవలెను.

జగతాని కుమారి
భర్త: నూకరాజు, డో.నెం.3-7/1,
పెద్దబొడ్డు వెంకటాయపాలెం,
తాళ్ళరేవు మండలం, కాకినాడ జిల్లా.
సెల్: 90306 89439

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం II ఎడిషనల్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 307/2019 in I.A. No. 910/2019

తెలగరెడ్డి మహాలక్ష్మి అనే లక్ష్మణ్ అదరస్ -పిటీషనర్స్
మరియు
మాదేపల్లి శ్రీను / అదరస్ -రెస్పాండెంట్స్

పై నెంబరు దావా గ్రంధములో మీ పై అనగా
రెండవ రెస్పాండెంట్:
1. గోక పట్టాభిరామయ్య, తండ్రి: జి.ఎస్.ఆర్. ఆంజనేయులు, C/o. రామాలయం గుడి దగ్గర, పందలపర్రు గ్రామము, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.

అను వారిపై తెలగరెడ్డి మహాలక్ష్మి అనే లక్ష్మణ్ / అదర్స్ ఒరిజినల్ సూట్లో నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున ఈ పేపరు పబ్లికేషను ద్వారా మీకు నోటీసులు అందజేయుటకు కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చినందున ఈ ప్రకటన వేయడమైనది. పై దావా **ది.31-03-2023**న వాయిదా వేసినందున మీరు స్వయంగా లేదా న్యాయవాది ద్వారా గాని పై కోర్టుకు **ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయి మీ యొక్క జవాబును సమర్పించుకొనవలెను. లేని యెడల మీరు పరోక్షమున తీర్మానించడమగునని తెలియపరచడమైనది.

ముత్తా రామారావు
సెల్: 9441171612
తాడేపల్లిగూడెం
జి.సాయికృష్ణ ప్రసాద్
తేది:18-03-2023
సెల్: 9848377977

యానాం వార్తలు

లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి

యానాంలో కుండపోత వర్షం..

ప్రజాశక్తి - యానాం

యానాంలో శనివారం కురిసిన భారీ వర్షానికి యానాం రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి.భారీ వర్షానికి నియోజకవర్గ లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులైన హై స్కూల్ రోడ్ , విష్ణాలయం వీధి,పిల్లారాయ వీధి ,జిక్రియా నగర్,చిన్న సెంటర్లలో భారీగా వర్షం నీరు చేరింది.యుకెవి నగర్ లో వర్షపు నీరు డ్రెయినేజీ మురుగు నీరు ఏకమై ఇండ్ల ముందు ప్రవహించింది. పిల్లారాయ స్వామి ఆలయం లోపలకి భారీగా వర్షం నీరు చేరింది. ఈ భారీ వర్షం కారణంగా మధ్యాహ్నం స్కూల్లు సెలవు ప్రకటించారు. లోతట్టు ప్రాంతాలను ఆర్ఎఒ మునుస్వామి వెళ్లి పరిశీలించారు. సంబంధిత అధికారులు రహదారుల్లో నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం యానాంలో ఉన్న ఆయా మంచినీటి చెరువుల నీటిమట్టాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

యువత మద్యం మత్తుపదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకుం టున్నారని యానాం చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక బీచ్ రోడ్ లో ఉన్న చైల్డ్ లైన్ ఆఫీస్ నందు ఏఎన్ఎం,ఆశ వర్కర్లకు మత్తు పదార్థాలు తీసుకుంటున్న యువతను ఏ విధంగా గుర్తించాలనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యువత డ్రగ్స్ కి బానిసలుగా మారుతున్నారని, 15 నుండి 35 వయసు గల మధ్య యువకులే ఎక్కువగా డ్రగ్స్ కు అలవాటు పడిన వారికి ఆకస్మికంగా వారి శరీరంలో ఊహించని మార్పులు సంభవించి అనేక ఆలోచనలు వస్తాయని అలాంటి వారిని గుర్తించి మార్చే ప్రయత్నం చేయాలని కోరారు. యానాం ఆరోగ్య శాఖ సిబ్బంది,జివివిఎస్ తాతారావు, చైల్డ్ లైన్ సిబ్బంది కె దేవి శ్రీదేవి, హెచ్ నూకరత్నం, ఎం గీత, పవన్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష

యానాం నియోజకవర్గంలో స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష శనివారం నిర్వహించినట్లు సిఎస్ వి నాగ నళిని కుమారి తెలిపారు. ఈ పరీక్షకు వివిధ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సుమారు 117 మంది హాజరయ్యారని అన్నారు. ఈ పరీక్ష పుదుచ్చేరి నుండి వచ్చిన అనిమిల్లి రామలింగేశ్వర రావు, కర్రీ భవాని ప్రసాద్ నేతత్వంలో జరిగిందని, ప్రాంతీయ విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ పరీక్షా కేంద్రాలను దగ్గరుండి పర్యావేక్షించినట్టు తెలిపారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.5/2022 in O.S.No.43/2007

Between
DHR: శ్రీ గుడివాడ నరసింహారావు, S/o సత్యనారాయణ మూర్తి, హిందూ, వయస్సు 75 సం॥, పురుషుడు, వ్యాపారం, రామ్ నగర్, ఉమెన్స్ కాలేజీ రోడ్డు, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC
AND
JDRS :1) శ్రీ మద్దుల దుర్గారావు, S/o విశ్వనాధం, హిందూ, వయస్సు 57 సం॥, పురుషుడు, వ్యాపారం, మునిపల్లి, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC
2) శ్రీ మద్దుల తిరుపతేశ్వర రావు, S/o విశ్వనాధం, హిందూ, వయస్సు 48 సం॥, పురుషుడు, వ్యాపారం, మునిపల్లి, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా...NDDJCJC

యీ నెంబరుతో Notice కోర్టు ద్వారాను, Regd Post ద్వారాను JDRS కు అనేక పర్యాయములు పంపించినన్నూ అమలు జరుగనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన వేయడమైనది.

యీ నెంబరులో 1వ JDR అయిన శ్రీ మద్దుల దుర్గారావు, S/o విశ్వనాధం, మునిపల్లి 2వ JDR అయిన శ్రీ మద్దుల తిరుపతేశ్వర రావు, S/o విశ్వనాధం మునిపల్లె అనువారు **ది. 27-3-2023వ తేదీ ఉదయం 10.30లకు** శ్రీ కోర్టు వారు పిలిపించే టైముకు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపరచుకోవలెను. లేనియెడల Exparteeచేసి పరోక్షమున తీర్మానించడమగును.
వాయిదా 27-3-2023.

P.Venkanna Babu
Adocate
Nidadavole, E.G.Dt
Cell : 93476 26143

వేలం ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 25/2017 in O.S. 170/2016

Between:
జవ్వాది సత్యనారాయణ ...డిక్రీహోల్డర్
మరియు
1) పాలిక అబ్బాయి
2) పాలిక సరస్వతి ...జడ్జిమెంట్డెట్టార్స్

పై నెంబరు గల కేసులో జె.డి.ఆర్స్ నుండి డిక్రీహోల్డర్కు రావలసిన బాకీగాను జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని **ది. 21-03-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల** నుండి యిస్తిహారు షరతులకు లోబడి పై కోర్టువారి ఎదుట వేలం వేయబడును. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని ఎవరైనా పాడదలచిన వారు **ది. 21-03-2023వ తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట హాజరు కావలెను.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), పిఠాపురం సబ్-రిజిష్ట్రీ, పిఠాపురం మండలం, భోగాపురం గ్రామం మరియు భోగాపురం గ్రామ పంచాయితీలోని డో.నెం. 3-357 గల 800 చ॥అ॥ల పెంకుటి ఇల్లు మరియు దాని ప్రక్కనే చేర్చుకుని గల య. 0-60 సెంట్లు వ్యవసాయ భూమికి హద్దులు: **తూర్పు:** కమిటీ హాల్; **దక్షిణం:** రోడ్డు; **పడమర:** మోరీ పెద్ద అప్పన్న గారి ఆస్తి; **ఉత్తరం:** కీర్తి అప్పారావు గారి భూమి.

పై హద్దుల మధ్యగల పెంకుటి ఇల్లు, వ్యవసాయ భూమి వేలం వేయబడును.

DHr విలువ : రూ. 1,50,000/-
అమీనా విలువ : రూ. 3,00,000/-
MVC విలువ : రూ. 17,49,000/-

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.13-3-2023 పిఠాపురం. సెల్: 9848006149

మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు :: కాకినాడ
I.A.No. 772/2022 in A.S.No. 45/2017

బిట్వీన్:
ముమ్మిడి సత్యశివరామకృష్ణ @ సతీష్ ...పిటీషనరు /అప్పిలెంట్
మరియు
బూరుగుపల్లి వెంకటరమణ అండ్ అదర్స్ ...రెస్పాండెంట్స్

టు: ఆర్-1: బూరుగుపల్లి వెంకటరమణ, తండ్రి: శేషారావు, వ్యాపారం, ఫ్లాట్ నెం. 1, త్రివేణి సంఘం అపార్ట్మెంటు, వెంకటనగర్, కాకినాడ.
ఆర్-2: పులగుర్తి వెంకటేశ్వరి, భర్త: విజయకుమార్, గృహిణి, డో.నెం. 1-150, పెంకే వారి వీధి, తాళ్ళరేవు గ్రామం, తాళ్ళరేవు మండలం.

పై నెంబరు పిటీషనులో ఆర్1 మరియు ఆర్2 రెస్పాండెట్సు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.04-04-2023నకు వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏమైనా ఉంటే తెలియ జేసుకొనవలెను. లేనిచో పై పిటీషను మీ పరోక్షమందు తీర్మానించబడును.

వసుధ శ్రీనివాసు
తాడి వెంకటరెడ్డి
న్యాయవాదులు, కాకినాడ.
సెల్: 98486 54030